ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ బుధవారం 03-9-2025 సంపుటి : 1 సంచిక :82 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## ఎరువుల సరఫరాపై రైతులకు ఆందోళన వద్దు

- యూరియా బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు
- మార్క్ ఫెడ్ ద్వారా 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు
- గత ఏడాదితో పోలిస్తే 91 వేల మెట్రిక్ టన్నుల అదనంగా యూరియా సరఫరా
- రసాయన ఎరువుల వినియోగంపై అన్నదాతలకు అవగాహన కల్పించాలి
- తక్కువ మొత్తంలో ఎరువులు, పురుగుమందుల వాడే రైతులకు సబ్సిడీలు
- కాఫీ తోటల తెగుళ్లపై తక్షణం చర్యలు చేపట్టాలి
- ఉద్యాన పంటలు, ఎరువుల లభ్యత, మార్కెటింగ్శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష





రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. డిమాండ్ కంటే అదనంగానే నిల్వలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలి పోకుండా కఠినంగా వ్యవహరించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఉద్యాన పంటలు, ఎరువుల లభ్యత, మార్కెటింగ్ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఇ-క్రాప్ ద్వారా రాష్ట్రంలో ఎంత మేర ఏ పంటలు సాగు అవుతున్నాయి. ఎరువుల వినియోగం ఎంత జరుగుతుందన్న లెక్కలు తీయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నిరంతర పర్యవేక్షణ ద్వారా సమస్య రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 2.02 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా అయ్యిందని.. వాస్తవ డిమాండ్ కంటే అదనంగా నిల్వలు ఉన్నాయని అధికారులు వివరించారు. గతంతో పోలిస్తే ఈసారి 91 వేల మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా వచ్చినట్టు తెలిపారు. ఇక డిఏపి 51,700 మెట్రిక్ టన్నుల మేర వచ్చిందని.. గత ఏడాదితో పోలిస్తే 16 వేల మెట్రిక్ టన్నులు ఇది అదనమని అధికారులు సీఎంకు తెలిపారు. కాంప్లెక్స్ ఎరువులు కూడా ప్రస్తుత ఏడాదిలో 2.72 లక్షల మెట్రిక్ టన్నుల మేర వచ్చిందని వివరించారు. గతంతో పోలిస్తే 1.20 లక్షల మెట్రిక్ టన్నులు ఇది అదనమని తెలియచేశారు.దీనిపై స్పందించిన సీఎం రాష్ట్రంలో ఎరువుల లభ్యత ఇంతగా ఉన్నా.. కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని.. ఇంటిగ్రేటెడ్ ఫెర్టిలైజర్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా యూరియా వినియోగం కూడా లెక్కించాలని అన్నారు.

**రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకం తగ్గితే సబ్సిడీలు**

రసాయన ఎరువులు, పురుగు మందుల రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఆ మేరకు వాటి వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. పంటల సాగులో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించిన రైతులకు రాయితీలు ఇచ్చే అంశంపై ప్రణాళికలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఎవరు ఎంత వినియోగిస్తున్నారనే అంశాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఎప్పటికప్పుడు రైతు సేవా కేంద్రాల ద్వారా కూడా ఎరువుల వినియోగంపై గణాంకాలు నమోదు చేయాలని స్పష్టం చేశారు.

**11 ఉద్యాన పంటలకు సాగు ధర దక్కాలి**

రాష్ట్రంలోని 11 ఉద్యాన పంటలకు సంబంధించి సాగు వ్యయానికి తగినట్టే ఆయా పంటలకు కనీస ధర వచ్చేలా చూడాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్ట పోవడానికి వీల్లేదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. మరోవైపు కాఫీ తోటలకు కొత్తగా వచ్చిన బోరర్ తెగులు పై తక్షణమే చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. కొత్త తెగులు వచ్చిన కాఫీ పంట 20 ఎకరాల్లో ఉందని...దానిని తక్షణం తొలగించాల్సిన అవసరం ఉందని అధికారులు సీఎంకు తెలిపారు. ఇతర ప్రాంతాలకు తెగులు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. అలాగే తొలగించిన పంటకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని స్పష్టం చేశారు. వచ్చే మూడేళ్ల పాటు ట్రాప్ లను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాల్సిందిగా ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. మరోవైపు ఉల్లి పంట మొత్తాన్ని కొనుగోలు చేయాల్సిందిగా అధికారులకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ఉల్లిని స్థానికంగా కమ్యూనిటి హాళ్లను తీసుకుని ఆరబెట్టాలని సీఎం సూచనలు జారీ చేశారు. ఇప్పటి వరకూ హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లకు సంబంధించి రూ.54 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని .. మరో రూ.59 కోట్లు చెల్లించాల్సి ఉందని తెలిపారు. అలాగే ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, సీఎస్ కె.విజయానంద్, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## స్వార్థపు సుంకాలు విధించినా మనల్ని ఎవరూ ఆపలేరు: ప్రధాని మోదీ

- భారతదేశ జీడీపీ 7.8% వృద్ధితో అంచనాలను మించిన ఆర్థిక వ్యవస్థ
- ట్రంప్ సుంకాలను విమర్శించిన మోదీ
- అన్ని రంగాల్లో కనిపిస్తున్న వృద్ధి
- భారత్‌పై అమెరికా సుంకాలు




ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో "ఆర్థిక స్వార్థ ప్రయోజనాల వల్ల కలిగే సవాళ్లు" ఉన్నప్పటికీ భారతదేశం స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలు ఆర్థిక స్వార్థం ద్వారా నడిచే ఆందోళనలు, సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, భారతదేశం ఈ వృద్ధిని సాధించిందని ఆయన పేర్కొన్నారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతీయ వస్తువులపై విధించిన సుంకాలను మోదీ విమర్శించారు. చైనా, జపాన్ పర్యటన ముగించుకున్న ఒక రోజు తర్వాత ఢిల్లీలో జరిగిన సెమికాన్ ఇండియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భారత ఆర్థిక వ్యవస్థ ప్రతి అంచనాను అధిగమించిందని అన్నారు. భారత జీడీపీ 6.5 శాతం అంచనాతో పోలిస్తే 7.8 శాతం పెరిగింది. గత సంవత్సరం ఇదే సమయంలో కంటే ఈ సంఖ్య 1.3 శాతం పాయింట్లు ఎక్కువ.గత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో జీడీపీ 6.5 శాతం వృద్ధి చెందింది, 2025-2026లో అదే మూడు నెలల కాలంలో వృద్ధి ఐదు త్రైమాసికాలలో అత్యంత వేగవంతమైన పెరుగుదలను సూచిస్తుంది. మునుపటి అత్యధిక జీడీపీ వృద్ధి 2024 జనవరి-మార్చి త్రైమాసికంలో 8.4 శాతంగా ఉంది. తయారీ, సేవలు, వ్యవసాయం, నిర్మాణం వంటి అన్ని రంగాలలో ఈ వృద్ధి కనిపిస్తుందని ప్రధాని మోదీ అన్నారు. భారత్‌పై ట్రంప్ చేస్తున్న "చనిపోయిన ఆర్థిక వ్యవస్థ" అనే విమర్శను ప్రతిఘటిస్తూ, ఈ వృద్ధి పథం భారతదేశాన్ని మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా వేగంగా అభివృద్ధి చెందడానికి ముందుకు నడిపిస్తోందని ఆయన అన్నారు.

గత నెలలో భారత్‌పై 25 శాతం సుంకం, రష్యన్ చమురు కొనుగోలు చేసినందుకు అదనంగా 25 శాతం సుంకాన్ని అమెరికా విధించింది. జనవరిలో తిరిగి అధికారంలోకి వచ్చిన ట్రంప్, రష్యన్ చమురు కొనుగోలు చేయడం ద్వారా ఉక్రెయిన్‌పై మాస్కో ప్రాణాంతక దాడులకు భారత్ ఆజ్యం పోస్తోందని ఆరోపించారు.


## రాష్ట్రంలో ఐదేళ్లపాటు రైతులను ఇబ్బందిపెట్టింది ఎవరు?



రైతుల పట్ల కొందరు మొసలి కన్నీరు కారుస్తున్నారు.. రాష్ట్రంలో ఐదేళ్లపాటు రైతులను అనేక ఇబ్బందులు పెట్టింది ఎవరని ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. వ్యవసాయశాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష అనంతరం సచివాయలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించామని గుర్తు చేశారు. "మిర్చి రైతులకు సమస్య వస్తే వెంటనే కేంద్రమంత్రితో సీఎం మాట్లాడారు. ఆహార పంటలు నష్టపోయినప్పుడు ప్రభుత్వాలు ఆదుకోవడం మామూలే. వాణిజ్య పంటల రైతులను కూడా ఆదుకున్న ప్రభుత్వం మాదే. పచ్చి అబద్ధాలు మాట్లాడే ప్రతిపక్ష పార్టీ ఈ రాష్ట్రంలో ఉన్నందు.. వాస్తవాలు మీడియానే ప్రజలకు తెలియజేయాలి" అని అచ్చెన్నాయుడు అన్నారు.

## అధునాతన స్మార్ట్ కిచెన్ ప్రారంభించిన నారా లోకేశ్

కడప: కడప జిల్లా సీకేదిన్నె ఎంపీపీ హైస్కూలులో అధునాతన స్మార్ట్ కిచెన్‌ను మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. ఈ కిచెన్‌లో 1787 మంది విద్యార్థులకు భోజనం తయారు చేసి.. పంపిణీ చేశారు. కమలాపురం నియోజకవర్గంలో 2, జమ్మలమడుగు నియోజకవర్గంలో 2, కడప నియోజకవర్గంలో మరో స్మార్ట్ కిచెన్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ 5 స్మార్ట్ కిచెన్ల ద్వారా 136 పాఠశాలల్లోని 10,323 మందికి రుచికరమైన భోజనం తయారు కానుంది. ప్రత్యేక వాహనాల ద్వారా వండిన భోజనాన్ని పాఠశాలలకు తరలించనున్నారు. డిసెంబర్ నాటికి జిల్లా వ్యాప్తంగా 11 మండలాల్లో 33 అడ్వాన్స్‌డ్ స్మార్ట్ కిచెన్లు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ వెల్లడించారు. వాటి ద్వారా 1,24,689 మంది విద్యార్థులకు ఆహారం



## మత్తు పదార్థాల గుర్తింపులో స్లీపర్ డాగ్స్ పనితీరు అద్భుతం: హోంమంత్రి అనిత



మత్తు పదార్థాల గుర్తింపులో శిక్షణ పొందిన స్లీపర్ డాగ్స్ పనితీరు అద్భుతంగా ఉందని హోంమంత్రి అనిత అన్నారు. మంగళగిరి ఆరో బెటాలియన్ ప్రాంగణంలో 22వ బ్యాచ్ పాసింగ్ అవుట్ పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హోంమంత్రి అనిత, డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు జాగిలాల ప్రదర్శన, విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ప్రస్తుత జాగిలాల ప్రదర్శన, క్రమశిక్షణ చూసి తనకు ఆశ్చర్యం కలిగిందని హోంమంత్రి అనిత అన్నారు.

## మోతీ మహల్‌ను ప్రారంభించిన గోవా గవర్నర్




విజయనగరం గ్రామీణం: విజయనగరం కోటలో రూ.12 కోట్లతో ఆధునికీకరించిన మోతీ మహల్‌ను గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు దంపతులు సోమవారం ప్రారంభించారు. మాన్సాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంఆర్ కళాశాలను ఈ భవనంలో కొనసాగించనున్నారు. అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దిన ఈ మోతీ మహల్ తరగతి గదుల్లో దాదాపు 2వేల మంది విద్యార్థులకు బోధించేలా ఏర్పాట్లు చేశారు. డిజిటల్ తరగతులు, కంప్యూటర్ ల్యాబ్‌లు నెలకొల్పారు. ప్రారంభోత్సవానికి ముందు అశోక్ గజపతిరాజు, ఆయన కుమార్తె, స్థానిక ఎమ్మెల్యే అదితి గజపతి రాజు విద్యాదాత రాజా సాహెబ్ పీవీజీ రాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, అశోక్ గజపతిరాజు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.





02.09.2025. రాష్ట్ర బెస్త సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన బి.శ్రీధర్ గారు జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు..

## తిరుపతి జిల్లా వెలుగు కార్యక్రమాల సమీక్ష సమావేశానికి హాజరైన సెర్ప్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి మరియు సెర్ప్ ఎక్స్ -అఫీసియో సెక్రటరీ శ్రీమతి వాకాటి కరుణ గారు.

తిరుపతి ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఈ సమీక్ష సమావేశం లో సెర్ప్ సీఈఓ గారు సిబ్బంది తో మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటి సారిగా ప్రతి సంఘ సభ్యురాలి పొదుపులు, తీసుకున్న ఋణాలు, వారు చెల్లించిన ఋణాలు, మిగిలిన వాయిదాలు మొదలగు మొత్తం సమాచారం "మన డబ్బులు మన లెక్కలు" మొబైల్ యాప్ ద్వారా ప్రతి సంఘ సభ్యురాలు ప్రతి నెల తెలుసుకునే వెసులుబాటు కల్పించినట్లు తెలియజేసారు. అలాగే ఒక సంవత్సర కాలం లో ప్రతి సంఘ సభ్యురాలికి కావలసిన ఋణాలు, ఋణ వినియోగం మొదలగు వివరాల తో ముందస్తుగా వారి నుండి తెలుసు కొని.. ప్రతి మహిళా సంఘ సభ్యురాలికి ఏ అవసరాలకి ఏ నెల లో ఏ రకమైన అప్పుకావాలి మొదలగు వివరాలతో వార్షిక ఋణ మరియు జీవనోపాధుల ప్రణాళిక రూపొందించి 2025-26 ఆర్థిక సంవత్సరంలో అమలు చేయడం జరుగుతున్నదని.. అలాగే ప్రతి సంఘ సభ్యురాలిని లక్షాధి కారి లేదా మిలియనీర్ గా చేసే లక్ష్యం తో సంఘ సభ్యులను మహిళా వ్యాపార వేత్తలుగా రూపుదిద్ద డానికి PMFME, PMEGP,MUDRA, ఉన్నతి, బ్యాంకు ఋణాలు మంజూరు




చేయించి అలాగే వారికి సాంకేతిక నైపుణ్యాన్ని మెరుగుపరిచే శిక్షణ ఇచ్చి తద్వారా అధిక ఆదాయం గడించే లా.. మరియు వారితో పాటు అదనంగా కనీసం మరో వ్యక్తికి లేదా అంత కంటే ఎక్కువ మందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో వెలుగు సంస్థ కృషి చేస్తోందని తెలియజేసారు. 2025-25 ఆర్థిక సంవత్సరం లో ఒక్క తిరుపతి జిల్లా లోనే సెర్ప్ వార్షిక ఋణ ప్రణాళిక ద్వారా సుమారు రూ 3200 కోట్లకు పైగా మహిళా సంఘ సభ్యులు వివిధ రుణాలు తీసుకొంటున్నారని.. ఈరుణాలన్ని సద్వినియోగం అయ్యేలా చూసి తద్వారా వారి ఆదాయం పెరిగేలా చూడడానికి సిబ్బంది ప్రత్యేక కృషి చేయాలన్నారు..

జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో వ్యవసాయ, పశుసంవర్ధక , ఉద్యాన వన , పరిశ్రమలు, చేనేత, హ్యాండీ క్రాఫ్ట్ వంటి శాఖల అనుసంధానం తో, బ్యాంకు వారి సహకారం తో జీవనోపాదుల కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాలని డి ఆర్ డి ఏ పీడీ కి సెర్ప్ సీఈఓ గారు సూచించారు..

మండలం వారీగా బ్యాంకు మేనేజర్లు, అనుబంధ శాఖల మండల స్థాయి అధికారులు, సెర్ప్ సిబ్బంది తో కన్వెర్జెన్సీ సమావేశాలు నిర్వహించి మహిళా సంఘ సభ్యుల జీవనోపాదుల పెంపునకు మరియు మహిళా ఎంటర్ప్రెన్యూర్లను ప్రోత్సహించేలా చూడాలన్నారు.

జీవనోపాదుల కార్యక్రమాలను విజయంతంగా అమలు చేయుటకు సిబ్బంది( సీసీ, ఏపీఎం, డీపీఎం లు) మరింత చొరవ చూపి మనస్సు పెట్టి విధులు నిర్వహించాలని కోరారు.

అలాగే ఈ సమీక్షా సమావేశంలో పీడీ డి ఆర్ డి ఏ శోభన్ బాబు, అడిషనల్ పి. డి ప్రభావతి జిల్లా లోని సెర్ప్ డి పి ఎం లు, ఏపీఎం లు మరియు సీసీలు హాజరు అయినారు.

## ఇండియా స్కిల్స్ కాంపిటీషన్-2025 పోటీకి సంబంధించి ఈరోజు తిరుపతి జిల్లా ,గౌరవ కలెక్టర్ గారి చేతుల మీదుగా ఇండియా స్కిల్స్ కాంపిటీషన్-2025 పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగినది.

ఇండియా స్కిల్స్ 2025 పోటీకి నమోదు చేసుకోవడానికి, అధికారిక స్కిల్ ఇండియా డిజిటల్ హబ్ (SIDH) పోర్టల్‌ను సందర్శించి, సెప్టెంబర్ 30, 2025 గడువుకు ముందే eKYC ధృవీకరణతో సహా మీ రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేయండి అని శ్రీ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ గారు, IAS, గౌరవ కకలెక్టర్, తిరుపతి జిల్లా గారు తెలియజేశారు.

ఈ పోటీ 16 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల భారతీయ పౌరులకు తెరిచి ఉంటుంది మరియు ఆసక్తిగల అభ్యర్థులు SIDH పోర్టల్‌లో ఖాతాను సృష్టించడం ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

నమోదు దశలు:

1. పోర్టల్ సందర్శించండి: స్కిల్ ఇండియా డిజిటల్ హబ్ వెబ్‌సైట్‌కి వెళ్లండి: www.skillindiadigital.gov.in .

2. ఒక ఖాతాను సృష్టించండి: రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించడానికి "ఇండియా స్కిల్స్ 2025" విభాగంపై క్లిక్



చేసి, మీ 10-అంకెల మొబైల్ నంబర్‌ను నమోదు చేయండి.

3. OTP ని నమోదు చేయండి: మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు మీరు వన్-టైమ్ పాస్‌వర్డ్ అందుకుంటారుబీ కొనసాగడానికి దాన్ని నమోదు చేయండి.

4. పాస్‌వర్డ్‌ను సెట్ చేయండి: నాలుగు అంకెల సంఖ్యా పాస్‌వర్డ్‌ను సృష్టించండి.

5. పూర్తి eKYC: మీ 12-అంకెల ఆధార్ నంబర్‌ను నమోదు చేసి, OTPతో ధృవీకరించడం ద్వారా మీ eKYCని పూర్తి చేయమని మీరు ప్రాంప్ట్ చేయబడతారు.

6. దరఖాస్తును పూరించండి: వ్యక్తిగత వివరాలు, చిరునామా మరియు విద్యా అర్హతల విభాగాలను కలిగి ఉన్న దరఖాస్తు ఫారమ్‌ను పూరించండి.

7. సమర్పించండి: అవసరమైన అన్ని వివరాలను పూరించిన తర్వాత దరఖాస్తు ఫారమ్‌ను సమర్పించండి.

కీలక వివరాలు

8. అర్హత: 16 నుండి 25 సంవత్సరాల వయస్సు గల భారతీయ పౌరులు అర్హులు.

గడువు: రిజిస్ట్రేషన్లు సెప్టెంబర్ 30, 2025న ముగుస్తాయి.

ప్రయోజనం: ఈ పోటీ వరల్డ్ స్కిల్స్ కాంపిటీషన్ 2026 వంటి అంతర్జాతీయ నైపుణ్య కార్యక్రమాలలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడానికి ప్రతిభావంతులైన యువతను గుర్తించి, వారిని పెంపొందిస్తుంది .

More details contact: 9966601867, 7207389948

## మత్తు పదార్థాల గుర్తింపులో స్లీపర్ డాగ్స్ పనితీరు అద్భుతం: హోంమంత్రి అనిత



మూగజీవాలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన సిబ్బందికి అభినందనలు తెలిపారు. ప్రతి జాగిలానికి రెండు అంశాల్లో శిక్షణ ఇవ్వడం ఇదే తొలిసారని పేర్కొన్నారు. వంద ఎకరాల్లో అప్పా నిర్మాణం చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు వెల్లడించారు. రేపల్లెలో యువతిపై అత్యాచారం ఘటనలో ఎలాంటి ఆధారం దొరకలేదని తెలిపారు. డాగ్ స్క్వాడ్ వచ్చి ఆనవాళ్లు గుర్తించాక 36 గంటల్లోనే పట్టుకున్నారన్నారు. పోలీసు జాగిలాల శిక్షణతోపాటు వాటి సంరక్షణపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

అనంతరం డీజీపీ మాట్లాడుతూ.. జాగిలాలకు ఏపీ పోలీసు చరిత్రలోనే సరికొత్త శిక్షణ ఇచ్చామని తెలిపారు. డ్రగ్స్‌ను కూడా గుర్తించేలా ఈ శిక్షణ కొనసాగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ పూర్తిగా నిరోధించాలని కార్యక్రమాలు చేపట్టామన్నారు. నిరంతరం నిఘా ఉంచి ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగించడం వల్ల నేరాలు తగ్గుముఖం పట్టాయని చెప్పారు. తాజా 22వ బ్యాచ్‌కు సరికొత్త విధానంలో అనేక అంశాల్లో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. సమాజ శ్రేయస్సులో పోలీసులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## కాణిపాకం లో వృషభవాహనోత్సవం - భక్తి, వైభవం, వంశగౌరవం కలిసిన వేడుక

కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఐదవ రోజు జరిగిన వృషభవాహన సేవ అపూర్వంగా, ఆధ్యాత్మికంగా, అంగరంగ వైభవంగా జరిగింది. వేదమంత్రాల నాదం, మంగళవాయిద్యాల మధురస్వరాలు, భక్తుల జపాలు - అన్నీ కలసి ఒక దివ్యమైన వాతావరణాన్ని సృష్టించాయి.

వృషభవాహనం ప్రాముఖ్యత

పురాణాల్లో వృషభం అనగా ధర్మానికి ప్రతీక. వృషభవాహనంపై వినాయకుడు విహరించడం అంటే ధర్మసంరక్షకుడిగా, విశ్వానికి ఆధారమైన శక్తిగా దర్శనమివ్వడం. ఈ దివ్య దర్శనం పొందిన భక్తులు సర్వ పాపవిమోచనంతో క్షేమాన్ని పొందుతారని నమ్మకం.

శాలివాహన వంశస్థుల ఉభయదానం

ఈ వాహన సేవను విశేషంగా శాలివాహన వంశస్థులు ఉభయదారులుగా సమర్పించడం ఎంతో విశిష్టమైంది. శాలివాహన చక్రవర్తి భారతీయ సంస్కృతికి రక్షకుడిగా నిలిచాడు. ఆయన వంశం నుండి వచ్చిన కుమ్మరి బంధువులు నేటికీ సంప్రదాయాన్ని కాపాడుకుంటూ, మట్టి రూపాలలో దైవాన్ని ఆవిష్కరించే ఆధ్యాత్మిక శక్తిగా నిలుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుండి శాలివాహన వంశీయులు వందలాదిమంది ఒకే వేదికపై చేరడం, ఉత్సవంలో ఉత్సాహంగా పాల్గొనడం వారి సమైక్యత,





భక్తి, వంశగౌరవానికి నిదర్శనం. వారి చేత చెక్కభజనలు, కోలాటాలు తిరువీధులలో మారుమ్రోగగా, కాణిపాకలో పౌరాణిక కాలం పునరావృతమైనట్లుగా అనిపించింది.

**భక్తుల ఆనందం**

ఉత్సవాన్ని వీక్షించేందుకు వేలాదిమంది భక్తులు తరలి వచ్చారు. స్వామివారి వాహనాన్ని చూడటానికి జనాలు ఉత్సాహంగా క్యూలలో నిలబడి, "వినాయకా%ా% వినాయకా%ా%" అనే గోష్ఠి నినాదాలతో గగనాన్ని మారుమ్రోగించారు. అన్నపూర్ణా వంటశాలలో అన్నప్రసాదం స్వీకరించి భక్తులు ఆనందభాష్పాలతో "స్వామివారి దర్శనం లభించడం పుణ్యం" అని వ్యాఖ్యానించారు.

**సంప్రదాయం - శక్తి - శాంతి**

వృషభవాహనోత్సవం ద్వారా వినాయకుడు అందించిన సందేశం %-% ధర్మమే ఆధారం, ఏకత్వమే బలం, భక్తియే శ్రేయస్సు. శాలివాహన వంశీయుల సమైక్యత ఈ ఉత్సవంలో వెలుగొందగా, కాణిపాక తిరువీధులు ఆధ్యాత్మిక శోభతో కళకళలాడాయి.

ఇలా కాణిపాకలో ఐదవ రోజు వృషభవాహనోత్సవం భక్తి, పౌరాణిక వైభవం, వంశగౌరవం సమ్మిళితమైన ఒక దివ్య సంబరంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు పొన్నా రవికుమార్ కాణిపాక వృషభవాహనం మరియు ఉభయదారుడు ఢిల్లీ శెట్టి, మురళి ఆముదాల హరి మరియు కుమ్మర కుల బంధువులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## ర్యాలీలో బైక్ కోల్పోయిన ఓ వ్యక్తి.. న్యూ బైక్‌ను ఇచ్చిన రాహుల్ గాంధీ!



ఓటర్ అధికార్ యాత్ర ర్యాలీలో బైక్‌ను కోల్పోయిన హోటల్ యజమానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సోమవారం న్యూ బైక్‌ను బహుమతిగా ఇచ్చారు. ఆగస్టు 27న దర్భంగాలో రాహుల్ గాంధీ రోడ్‌షో, ర్యాలీ నిర్వహించగా.. సమీపంలో పార్క్ చేసిన బైక్‌లను భద్రతా సిబ్బంది ఆ ర్యాలీకి ఉపయోగించారు. వాటిలో ఆ హోటల్ యజమాని శుభమ్‌కు చెందిన పల్సర్ 220 బైక్ కూడా ఉంది.

శుభమ్ తెలిపిన వివరాల ప్రకారం.. మొదట భద్రతా సిబ్బంది టీ తాగడానికి ఆగారు. కొంత సమయం తర్వాత రోడ్ షో కోసం బైక్స్ కావాలని కోరారు. ఈ రోడ్ షో కేవలం 1.5 కిలో మీటర్ల మాత్రమే ఉంటుందని తర్వాత తిరిగి ఇస్తామని హామీ ఇచ్చారు. భద్రతా బృందం అతన్ని కూడా తన బైక్‌పై తీసుకెళ్లింది. కానీ తర్వాత ఎస్‌యూవీకి మారమని కోరారు. అయితే ఇక్కడ ట్విస్ట్ ఏమిటంటే రోడ్‌షో ముగిసిన తర్వాత తన బైక్, భద్రతా సిబ్బంది ఎక్కడా కనిపించలేదు. తర్వాత సిబ్బంది ఆరు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. అయితే అందులో తన బైక్ కనిపించలేదు.

ఈ విషయం కాంగ్రెస్ నాయకుడు దేవేంద్ర యాదవ్‌కు తెలిసింది. వెంటనే అతన్ని పట్నాకు రావాలని ఆహ్వానించారు. ఓటర్ అధికార్ యాత్ర ముగింపు కార్యక్రమ వేదికపై రాహుల్ గాంధీ స్వయంగా తనకు కొత్త బైక్ తాళాలు అందించినట్లు శుభమ్ తెలిపారు. ర్యాలీలో తను కోల్పోయిన బైక్ మోడల్‌నే బహుమతిగా ఇచ్చారని ధాబా యజమాని శుభమ్ మీడియాకు తెలిపారు.

## దేశ వ్యతిరేక చర్యలకు పాల్పడిన విదేశీయులకు భారత్‌లోకి నో ఎంట్రీ



దేశ వ్యతిరేక చర్యలకు పాల్పడిన విదేశీయులు భారత్‌లోకి రాకుండా అడ్డుకునేందుకు చర్యలు చేపట్టాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. గతంలో భారత్‌కు వచ్చి.. గూఢచర్యం, అత్యాచారం, హత్య, ఉగ్రవాద చర్యలు, నిషేధిత సంస్థలలో సభ్యులుగా ఉండటం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి ఆరోపణలపై దోషులుగా తేలి.. వారి దేశాలకు వెళ్లిపోయిన విదేశీయులపై ఈ చర్యలు తీసుకోవాలని సూచించింది. అటువంటి వారు తిరిగి భారత్‌లోకి ప్రవేశించకుండా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు చర్యలు చేపట్టాలని కేంద్ర హోంశాఖ ఆదేశించింది. అలాంటి వారిని గుర్తిస్తే వారిని నిర్బంధించాలని పేర్కొంది. ఇటీవల ప్రవేశపెట్టిన ఇమ్మిగ్రేషన్ ఫారినర్స్ చట్టం (2025) ప్రకారం దేశవ్యతిరేక చర్యల కు పాల్పడిన విదేశీయులను గుర్తించి.. వారిని అదుపులోకి తీసుకునేందుకు వీలుగా ప్రత్యేక హోల్డింగ్ సెంటర్లు లేదా నిర్బంధ శిబిరాలను ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఈ విషయంలో సరిహద్దు రక్షణ దళాలు, కోస్ట్ గార్డులు కూడా బాధ్యత తీసుకోవాలని హోంమంత్రిత్వ శాఖ ఆదేశించింది. సరిహద్దుల వద్ద భారత్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నించే అక్రమ వలసదారులను నిరోధించడానికి చర్యలు తీసుకోవాలని పేర్కొంది. అంతే కాకుండా భారత్‌లో ఉద్యోగం చేయడానికి చెల్లుబాటు అయ్యే వీసా ఉన్న విదేశీయులు ఇక్కడి పౌర అధికారుల అనుమతి లేకుండా విద్యుత్, నీరు, పెట్రోలియం వంటి వాటికి సంబంధించిన ప్రైవేటు ఉద్యోగాల్లో చేరకూడదని షరతు పెట్టింది. కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా పర్వతారోహణ యాత్రలు సైతం చేపట్టొద్దని సూచించింది.

అఫ్గానిస్థాన్, చైనా, పాకిస్థాన్‌లలో జన్మించిన విదేశీయులకు భారత్‌లోని అరుణాచల్ ప్రదేశ్, మణిపుర్, మిజోరాం, నాగాలాండ్, సిక్కిం, ఉత్తరాఖండ్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, జమ్మూ కశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాల్లో ప్రవేశం నిషిద్ధమని తెలిపింది. అవి సున్నితమైన సరిహద్దు ప్రాంతాలు కాబట్టి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది.

## చనిపోయిన నా తల్లిని అవమానించారు.. అభ్యంతరకర వ్యాఖ్యలపై మోదీ ఆవేదన

బిహార్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్వహించిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో కొందరు వ్యక్తులు ప్రధాని మోదీ తల్లిని దూషించారంటూ భాజపా ఇటీవల తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా మోదీ స్పందించారు. ఆర్జేడీ-కాంగ్రెస్‌లు నిర్వహించిన పలు సమావేశాల్లోను, వేదికల పైనా చనిపోయిన తన తల్లిని అవమానిస్తూ మాట్లాడారని, ఆమెకు అవమానం జరిగిందని ప్రధాని ఆవేదన వ్యక్తంచేశారు.

బిహార్ రాజ్య జీవికనిధి శాఖ సహాయ సంఘ్ లిమిటెడ్‌ను మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం దాదాపు 20 లక్షల మంది మహిళలను ఉద్దేశించి కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. కొన్నిరోజుల క్రితం బిహార్‌లో ఆర్జేడీ- కాంగ్రెస్‌ల వేదికపై తన తల్లిని ఉద్దేశిస్తూ కొందరు అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారన్నారు. ఈ వ్యాఖ్యలు కేవలం తన తల్లికి జరిగిన అవమానం మాత్రమే కాదని, దేశంలోని తల్లులు, సోదరీమణులకు జరిగిన అవమానమన్నారు. ఇవి తనను ఎంతో బాధించాయని మోదీ పేర్కొన్నారు. బిహార్ ప్రజలు కూడా తనలాగే బాధ పడ్డారనే విషయం కూడా తెలుసన్నారు.

దివంగత మాతృమూర్తి హీరాబెన్ మోదీ తనను, తోబుట్టువులను పెంచేందుకు ఎంతో కష్టపడ్డారన్నారు. 'అమ్మ అనారోగ్యంతో ఉండేది. అయినా మమ్మల్ని పెంచేందుకు పనిచేస్తూనే ఉండేది. మాకు దుస్తులు కొనేందుకు ప్రతి పైసా ఆదా చేసేది. మన దేశంలో అలాంటి తల్లులు కోట్లాది మంది ఉన్నారు. దేవతల కంటే తల్లి స్థానం చాలా గొప్పది' అని మోదీ పేర్కొన్నారు. ఈసందర్భంగా రాజ కుటుంబాల్లో పుట్టిన యువరాజులు.. పేద తల్లి బాధలు, ఆమె కుమారుడు చేసే పోరాటాలను అర్థం చేసుకోలేరంటూ రాహుల్, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌లను ఉద్దేశిస్తూ విమర్శించారు. వారంతా గోల్డెన్‌స్పూన్‌తో పుట్టారని, బిహార్‌లో అధికారం తమ కుటుంబాలకే దక్కాలనే స్వార్థంతో ఉన్నారని విమర్శించారు. ప్రజలు ఈ పేద తల్లి కుమారుడిని ఆశీర్వదించి, ప్రధానిని చేశారన్నారు. దీన్ని నామ్‌దార్లు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. బిహార్‌లో ఇటీవల కాంగ్రెస్ నిర్వహించిన ఓ సభలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు మోదీ, ఆయన తల్లిని దూషిస్తూ వ్యాఖ్యలు చేశారని భాజపా ఆరోపించింది. దీనికి సంబంధించి పార్టీ నేతలు పట్నాలోని కొత్వాలి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు. ఈమేరకు ఓ వ్యక్తిని అరెస్టు చేశారు. ఈ వ్యాఖ్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇటీవల మాట్లాడుతూ.. దీనిపై రాహుల్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

గాయత్రి వార్తలు

03-09-2025

## జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ గారి 54 వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ.

వేలేరుపాడు: జనసేన పార్టీ అధినేత ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజు వేడుకలను జనసేన పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని బైక్ ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ హాస్పిటల్ నందు రోగులకు పాలు వాటర్ బాటిల్ బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కార్యకర్తలు వీర మహిళల నడుము కేక్ కటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదినారాయణ మాట్లాడుతూ 2014లో పవన్ కళ్యాణ్ గారు పార్టీ స్థాపించినప్పటి నుండి ఎన్నో సంఘటనలు ఎదుర్కొని పార్టీని ముందు నడిపించిన ఘనత పవన్ కళ్యాణ్ గారిది. 2024 శాసనసభ ఎన్నికల్లో 100% స్ట్రైక్ రేటు తో 21 ఎమ్మెల్యేలను ఇద్దరు ఎంపీలు గెలిచిన ఘనత జనసేనది. పవన్ కళ్యాణ్ ఆశయాల మేరకు పార్టీ సిద్ధాంతాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తామని కార్యకర్తలు తెలపడం



జరిగింది. అదేవిధంగా వివిధ పార్టీలో ఉన్నటువంటి నాయకులను త్వరలో జనసేన పార్టీ రాబోతున్నారు వారందరినీ కూడా కార్యకర్తలకు పరిచయం చేయడం జరిగింది. మండలంలో ఉన్న రైతులు కూడా కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. జనసేన వీర మహిళ పోడియం తులసి మాట్లాడుతూ జనసేన పార్టీలో అధికారం లేనప్పుడు జరిగిన అవమానాలను కార్యకర్తలు చెబుతూ భావోద్వేగానికి గురికావడం జరిగింది. అనంతరం



సుమారు 300 పైగా కార్యకర్తలకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎన్డీఏ కూటమి నాయకులు మరియు రిపోర్టర్లకు,న్యాయవాదులకు జనసేన పార్టీ కార్యాలయం నుండి కృతజ్ఞతలు తెలియజేశారు. పుట్టినరోజు వేడుకల్లో ఉపాధ్యక్షులు యుకె ముత్యాలరావు ప్రధాన కార్యదర్శి పొట్ల మోహన్ దొర దేవి సుధాకర్ హేమంత్, సమ్మయ్య, కోడూరు నాగు, సోషల్ మీడియా ఇన్చార్జ్ క్రాంతి కుమార్, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కుంట్రపాకం పంచాయతీ లో డాక్టర్ వైయస్సార్ 16వ వర్ధంతి వేడుకలు

**తిరుపతి రూరల్, గాయత్రి వార్తలు:**
చంద్రగిరి నియోజకవర్గంలో దిగవంతనేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి తిరుపతి రూరల్ మండలం కుంట్ర పాకం పంచాయతీలో నియోజవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు సమర్పించి, జోహార్ వైయస్ఆర్ అంటూ నినాదాలను చేశారు. అనంతరం రక్తదానం శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా



మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి నిలిచిపోతారని, అదేవిధంగా ప్రజా రంజక పాలన అందించారని, పేద ప్రజల కోసం ఆరోగ్య దాతగా, విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ప్రవేశపెట్టి ఎంతోమంది విద్యార్థులు భవిష్యత్తులకు పునాది వేశారని,అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేరువైన ఏకైక నాయకుడు మహానేతని ఆయన ముఖ్యమంత్రిగా చేసిన సేవలను మనమందరం గుర్తు చేసుకోవాలని తెలిపారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తున్న మాజీ ముఖ్యమంత్ర జగన్మోహన్ రెడ్డిని ప్రజలు ఎప్పుడూ ఆశీర్వదిస్తారని చెప్పారు . అనంతరం కుంట్రపాక సర్పంచ్ శుభ పద్మనాభం రెడ్డి ఏర్పాటుచేసిన రక్తదానం శిబిరంలో రక్తదానం చేసిన పలువురికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, పద్మనాభం రెడ్డి, కమరం వల్లి, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయండి.

**- పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టండి.**
**- కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి సెప్టెంబర్ 2, గాయత్రి వార్తలు:**
నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు సకాలంలో, నాణ్యతతో పూర్తి చేయాలని, ఎక్కడా చెత్త కుప్పలు లేకుండా తొలగించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అభివృద్ధి పనులపై ఇంజినీరింగ్, పారిశుద్ధ్యం పై హెల్త్ అధికారులు, పన్నుల వసూళ్ళు పై రెవెన్యూ అధికారులు, అక్రమ నిర్మాణాలు తదితరాలపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగంగా , నాణ్యతతో పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను



ఆదేశించారు. నగరంలో పారిశుద్ధ్యం కొంత వరకు మెరుగ్గా ఉన్నా, చెత్త కుప్పలు లేకుండా తొలగించాలని అన్నారు. అన్ని రకాల పన్నులను సకాలంలో వసూలు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నగరంలో అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు లేకుండా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన పిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. సచివాలయ ఉద్యోగులు



క్షేత్రస్థాయిలో అన్ని పనులను పరిశీలించాలని అన్నారు. ఎవరైనా వీధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, డి. ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో ఘనంగా వైయస్సార్ వర్ధంతి బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో

**శ్రీకాళహస్తి గాయత్రి వార్తలు**
శ్రీకాళహస్తి నియోజకవర్గం లో వైయస్సార్ 16 వ వర్ధంతి ని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా వైయస్సార్ కూడలి వద్ద, వైస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది, ఈ సందర్భంగా శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ పాలక మండలి చైర్మన్ అంజూరు శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వైయస్సార్ పాలన అంటేనే, అదొక ప్రత్యేక స్వర్ణయుగ పాలనగా చెప్పుకుంటారని, ఆయన పేదవాడి జీవితంలో ఎప్పుడు ఏది అవసరమవుతుందో దాని తగ్గట్టుగా,



అంతకుముందు ఎవరూ చేపట్టినటువంటి సరికొత్త పథకాలతో పేద కుటుంబాలను ఆదుకోవడంతో.. ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో దేవుడు గా నిలిచిపోయాడని, ఆ మహానుభావుడే గాని బ్రతికి ఉంటే రాష్ట్రం రెండుగా విడిపోయేది కాదని, కావున అలాంటి వ్యక్తిని ఈ వర్ధంతి, జయంతి రోజుకే కాకుండా ప్రతిక్షణం పేదల గుండెల్లో ఉంటారని, అదేవిధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం లో కూడా బియ్యపు మధుసూదన్ రెడ్డి కూడా ప్రజలు ప్రాణాపాయ పరిస్థితులు దగ్గరికి వెళ్లినటువంటి కోవిడ్ సమయంలో, ప్రతి కుటుంబానికి ఎనలేని సహాయ సహకారాలు అందించారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వైస్సార్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సిరాజ్ బాష, కంటా ఉదయ్ కుమార్,యువ నాయకులు సురేష్, మున్నా, మొగారాల గణేష్,వేలూరు రమేష్ మరియు కార్యకర్తలు అభిమానులు పెద్దయెత్తున్న పాల్గొన్నారు.

## కావలి రాజా వీధి గణేషుడి లడ్డు అక్షరముల మూడు లక్షల ఒక్క వెయ్యి రూపాయలు

**కావలి: గాయత్రి వార్తలు**
కావలి,పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలోని రాజా వీధిలో గల రాజా వీధి గణేష్ యూత్ వారు నిర్వహించన గణేషుడి విగ్రహం వద్ద ఉన్న లడ్డు వేలంపాట ఈరోజు ఉదయం జరిగింది... ఈ లడ్డు వేలంపాట కావలి పట్టణంలోనే రికార్డ్ స్థాయిలో నిలిచిందని కమిటీ సభ్యులు తెలిపారు.స్థానికంగా ఉండే తుమ్మలపల్లి రాజేష్ అనే వ్యాపారస్తుడు ఈ లడ్డు వేలంపాటలో పాల్గొని అక్షరముల మూడు లక్షల ఒక్క వెయ్య రూపాయలకు స్వామి వారి లడ్డు ప్రసాదములను కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేషుడి లడ్డు ప్రసాదముల వేలంపాటలో మాకు దక్కడం మాకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.



## కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా

**కావలి: గాయత్రి వార్తలు**
కావలి ట్రంక్ రోడ్ లోని ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా నున్న డాక్టర్ వైఎస్ఆర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.



## పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం

బుట్టాయగూడెం మండలం కృష్ణాపురం లో స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు గారు ఈ కార్యక్రమంలో చలపతి రావు,మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు, గద్దె అబ్బులు, దొమ్మటి జనార్దన్, పొట్ట రామారావు, కేరం వెంకటేశ్వరావు,మడకం కన్నపారాజు, కుందుల శ్రీను, మడకం వీరాస్వామి, బడిశా ముత్యాలరావు, చోడెం అర్జున్, గజ్జెల కన్నారావు,పూనెం మల్లేశ్వరావు, మాటూరి ముసలయ్య, మీడియం వెంకటస్వామి, కళ్యాణ్, రసూల్ పఠాన్, కాముటి పద్మరాజు, దెయ్యాల కృష్ణమోహన్,మానికిల శ్రీను, గార్లు తదితరులు పాల్గొన్నారు



## పేట బ్రదర్స్ అధ్యక్షతన పవర్ స్టార్ పుట్టినరోజు వేడుకలు



**శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా పట్టణంలో పేట బ్రదర్స్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి, రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు, ఈ రక్తదాన శిబిరానికి అధిక సంఖ్యలో జనసేన నాయకులు, వీర మహిళలు, జన సైనికులు, అభిమానులు పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అసాధారణ ప్రతిభ, అంకితభావంతో సినీ ఇండస్ట్రీలో పవర్ స్టార్ గా ఎదిగారని అన్నారు, రాజకీయరంగంలోనూ ప్రజా సమస్యలపై గొంతెత్తి మాట్లాడే ధైర్యవంతుడు అని,పవన్ కళ్యాణ్ నీతి, నిజాయితీ ,నిబద్ధత , సహాయ గుణం ఉన్నటువంటి వ్యక్తి అనీ, ఆయన కోసం ఒక రక్తదానమే కాదు దేనికైనా వెనకడుగు వెయ్యమని అన్నారు, ఆయన ఆశయాల కోసం నిరంతరం శ్రమిస్తూ ఉంటామని జనసేన నాయకులు తెలిపారు. ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు, పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి పట్టణంలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు**
శ్రీకాళహస్తి పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి గారు శ్రీకారం చుట్టారు. మంగళవారం ఆయన బృందమ్మ కాలనీ నందు రూ.16 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజ్ పనులకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ప్రాజెక్టు వీధిలో రూ.46 లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు అవసరమైన ప్రాథమిక వసతుల మెరుగుదల కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.



## సెప్టెంబర్ 2నసిపిఐ ఎంఎల్ ప్రజా పంథా కుక్కునూరు మండల కమిటీ ఆధ్వర్యంలో,






కుక్కునూరు మండలం అమరవరం ప్రాథమిక ఆరోగ్య వైద్యశాల ముందు ధర్నా చేసి పరిధిలోని అనేక గ్రామాలలోఉన్న విష జ్వరాలనుఅరికట్టాలని వైద్యదాధి కారిణి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భం గా సిపిఐ యం యల్ ప్రజా పంథా ఏలూరు జిల్లాకమిటీ కార్యదర్శి గౌస్ మాట్లాడుతూ, గ్రామాల్లో దోమలు విపరీతంగా ఉన్నాయని, దోమలవలనవిష జ్వరాలు పెరిగాయని,గత అనేక సంవత్సరాలుగా దోమల మందు కొట్టడం లేదని,ప్రజలకు దోమ తెరలు ఇవ్వటం లేదని, దోమల వలనడెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు వస్తున్నాయని అమరవరం లో ల్యాబ్ టెక్నీషియన్ పోస్ట్ లేదని, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టును వెంటనే భర్తీ చేయాలని, అన్ని రకాల రక్త పరీక్షలు లోనే చేయాలని అన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడం వలన వందల మంది పేషెంట్లుఅప్పులు చేసి భద్రాచలం వెళ్లిప్రైవేట్ ల్యాబ్ లలో వేలరూపాయలుఖర్చుపెట్టి రక్త పరీక్షలు చేయించు కుంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాలపై నిర్లక్ష్య వైఖరిని విడ నాడిప్రజల ఆరోగ్యాలు కాపాడాలని, గ్రామాలలో హెల్త్ క్యాంపు లు పెట్టాలని, గతంలో ప్రజలకు అందుబాటులో ఉన్న వైద్య సబ్ సెంటర్ లు కొన సాగించాలని గౌస్ అన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా నాయకులు బాచినేని సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి మున్ని, పార్టీ మండల నాయకులు మడకం మల్లేష్, మడకం మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 55వ రక్షణ పక్షోత్సవాల పోటీలను అద్భుత ప్రతిభ కనబరిచిన కొత్తగూడెం ఏరియా

**గాయత్రి వార్తలు**

సింగరేణి :ఎంఎన్ ఆర్ గార్డెన్స్ శ్రీరాంపూర్ లో ఆదివారం జరిగిన 55వ రక్షణ పక్షోత్సవాల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి సంస్థ చైర్మన్ ఎండి ఎన్. బలరామ్, ఐఆర్ఎస్ విశిష్ట అతిథిగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ శ్రీ ఉజ్వల్ థా హాజరయ్యారు. ఈ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియాకు జె. వి. ఆర్. ఓసీ. కి ఉపరితల గనుల గ్రూప్-1 విభాగంలో మొదటి బహుమతి, కిష్టారం ఓసి కి ఉపరితల గనుల గ్రూప్-3 విభాగంలో ద్వితీయ బహుమతి అలాగే గ్రూప్-3 కాంట్రాక్ట్ వర్కర్స్ విభాగంలో మొదటి బహుమతి, అండర్ గ్రౌండ్ గ్రూప్-1 విభాగంలో పద్మావతి ఖని మైన్ కు ద్వితీయ బహుమతి, అలాగే మైనింగ్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్స్ విభాగాలలో




కొత్తగూడెం ఏరియా ఎంవిటీసీ కి ద్వితీయ బహుమతి అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ రక్షణ పక్షోత్సవం లో భాగంగా నిర్వహించిన రక్షణ కు తీసుకుంటున్న చర్యల యందు వివిధ విభాగల సంబంధిత అధికారులు కొత్తగూడెం ఏరియా లోని అన్ని ఉపరితల అండర్ గ్రౌండ్ మైన్లను తనిఖీ చేసి ఈ బహుమతులను బహుకరించాలని ఇందులో కొత్తగూడెం ఏరియాకు అధిక సంఖ్యలో బహుమతులు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అలాగే సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్ రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, వారి దిశా నిర్దేశాలతో కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో చేస్తున్నందుకుగాను ఈ బహుమతులను అందుకోవటం జరిగిందని, సింగరేణి సంస్థ ఉత్పత్తిలో ఆదర్శప్రాయంగా ఉందని, అలాగే రక్షణలో కూడా ప్రమాద రహిత కంపెనీగా రూపుదిద్దాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, ప్రతి కార్మికుని ప్రాణాలు ఎంతో విలువైనవని ప్రమాదాలు జరగకుండా, ప్రమాదాలను నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని, అలాగే యాజమాన్యంతో పాటు కార్మికులు కూడా రక్షణను ఖచ్చితంగా పాటించాలని కోరారు. ప్రాణనష్టం చాలా ప్రమాదాల్లో నిర్లక్ష్యం, నిర్లిప్తత వల్లే చోటు చేసుకుంటున్నాయని రక్షణ లేని పని ప్రదేశాల్లో విధులు నిర్వహించమని యాజమాన్యం ఎప్పుడూ ఒత్తిడి చేయబోదని అదే సమయంలో ప్రతీ ఒక్కరూ కూడా స్వీయ రక్షణ అత్యంత ముఖ్యమన్న విషయాన్ని గ్రహించాలని సూచించారు. అలాగే గనుల్లో భద్రత పెంపుదలకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని కార్మిక సంఘాలు చేసిన సూచనలను పరిగణలోకి తీసుకొని అవసరమైన చర్యలను తీసుకుంటూ తమ పరిధిలోనికి లేనిది ఉన్నతాధికారుల దృష్టిలోనికి తీసుకెళ్తామని తెలియజేశారు.

## కాంగ్రెస్ లీడర్స్ అసమర్ధత పాలనకి భరత్ నగర్ రోడే నిదర్శనం

**-బీజేపీ నాయకురాలు జ్యోతి పండాల్**

**గాయత్రి వార్తలు**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్ లీడర్స్ అసమర్ధత పరిపాలన వలన ప్రజల్లో ఆగ్రహం పెరిగిపోతుంది అని చెప్పడానికి భరత్ నగర్ రోడే నిదర్శనం అని జ్యోతి పండాల్ మండి పడ్డారు. ఎన్నో సంవత్సరాలు గడుస్తున్నా ఈ రోడ్డుని ఎందుకు బాగు చేయడం లేదు అని జ్యోతి పండాల్ గతంలో అధికారంలో ఉన్న బీ ఆర్ ఎస్ వాళ్ళని ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ లీడర్స్ని ప్రశ్నించడం జరిగింది. ఏదో పండుగలకి పబ్బాలకి మాత్రమే ఈ రోడ్డుపైన ఎర్రమటి వేసి కవర్ చేసేస్తున్నారు కానీ దీనికంటూ ఒక పర్మినెంట్ సొల్యూషన్ కోసం కాంగ్రెస్ లీడర్స్ ఎందుకు ప్రయత్నించడం లేదు అని జ్యోతి పండాల్ ప్రశ్నించడం జరిగింది. కాంగ్రెస్ లీడర్స్ ఒక పైసా పని చేపించి పది రూపాయల ప్రచారం చేసుకుంటున్నారు. మొన్న కాంగ్రెస్ లీడర్స్ కృషి చేసి ఎర్రమట్టి పోయించారు, కానీ అది పెనం నుంచి పోయి పొయ్యిలో పడినట్టు అయ్యింది అని జ్యోతి పండాల్ అన్నారు. ఇంతకుముందు నీళ్లు నిలిచిన కూడా వాహనాలు అతి కష్టం మీద ప్రయాణించ గలిగారు, కానీ ఈ ఎర్రమట్టి పోయడం వల్ల బురదమయంగా మారి ద్విచక్ర వాహనాలు, ఆటోలు,లారీలు బురదలో చిక్కుకుపోయి క్రెన్ సహాయంతో బయటకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. సమస్యని తీర్చకుండా ఆ సమస్యను ఇంకా పెద్దగా చేస్తున్నారు. ఫోటోలకి ఫోజులు ఇవ్వకుండా ఓటు బ్యాంకు కోసం పనిచేయడం మానుకొని మనస్ఫూర్తిగా ప్రజలకు సేవ చేయాలని జ్యోతి పండాల్ మండిపడ్డారు.



## విఘ్నేశ్వరుని మహా హెూమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తనయుడు ఆకాష్ రెడ్డి



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు**

వినాయక చవితి పర్వదినాల శుభ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉత్తరాజి శరవణ కుమార్ ఆధ్వర్యంలో కొండమీట్టలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని మహా హెూమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తనయుడు బియ్యపు ఆకాష్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు తదితరులు. ముందుగా విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్నా రాయల్, కంటా ఉదయ్ కుమార్, శ్రీవారి సురేష్, జీవీకే రెడ్డి, పెరుమాళ్ చౌదరి,బాల గౌడ్,బాలు,యశ్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను రక్షించేందుకు చర్యలు:కలెక్టర్ పమేలా సత్పతి

**- కరీంనగర్: బొమ్మకల్ భూమి పరిశీలన, మానేరు రివర్ ఫ్రంట్ సమీక్ష**

**గాయత్రి వార్తలు**

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రభుత్వ భూములను ఆక్రమణలకు గురికాకుండా కాపాడేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మంగళవారం ఆయన కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ పరిధిలోని 728 సర్వే నంబర్లోని ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ భూమికి స్పష్టమైన హద్దులు నిర్ణయించి, అనధికార కట్టడాలను తొలగించమని, రాతి కడీలు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయమని



కలెక్టర్ సూచించారు. ఆర్డీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సర్వే ల్యాండ్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో అన్ని భూములను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**మానేరు రివర్ ఫ్రంట్ పరిశీలన**

అతనిది మానేరు రివర్ ఫ్రంట్ నిర్మాణ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు భూముల వివరాలు తెలుసుకోవడంలోనూ జరిగింది. ప్రైవేటు భూములను సేకరించడానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్ తదితరులు ఉన్నారు.

## వైయస్సార్ ఘాట్ వద్ద కాంగ్రెస్ నేతల నివాళి శ్రీకాళహస్తి ఇన్చార్జ్ తపాలా దామోద్దరం



దివంగత ముఖ్యమంత్రి, ప్రజాహిత రాజకీయాలకు నాంది పలికిన మహానేత స్వర్గీయ డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 16వ వర్ధంతి సందర్భంగా ఇడువులపాయలోని వైయస్సార్ ఘాట్ వద్ద కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డితో కలిసి తిరుపతి జిల్లా కాంగ్రెస్ నేతలు అంజలి ఘటించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ, రాజకీయాల్లో మహెూన్నత స్థానాన్ని దక్కించుకుని పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి గా నిలిచిన ఏకైక నాయకుడు వైయస్సార్ అని కొనియాడారు. అదేవిధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తపాలా దామోద్దరం మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రైతుల అపర భగీరధుడిగా, పేద విద్యార్థుల ఆశాకిరణంగా, పేద రోగుల సంజీవనిగా నిరంతరం పేద ప్రజల కోసమే జీవించిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి సేవలు చిరస్మరణీయాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్, జిల్లా బిసి అధ్యక్షులు బాలరాజు, విజయ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త.రేషన్ కార్డులు. కళ్యాణ లక్ష్మి. షాద్ ముబారక్. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ..

**గాయత్రి వార్తలు**

ఈరోజు ఆందోల్ నియోజకవర్గం లోని అల్లాదుర్గం మండల కేంద్రము లోని అన్ని గ్రామాల కు సంబంధించిన కొత్త రేషన్ కార్డులు రేషన్ కార్డులలో కొత్త పేర్లు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులు పంపిణీ కార్యక్రమం జరిగింది మన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం పేదల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం చేయనటువంటి పథకాలను అద్భుతంగా ప్రజలలోకి తీసుకెళ్తున్న మన ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో మన రాష్ట్ర వైద్య ఆరోగ్య అండ్ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశానుసారం ఈరోజు మన వట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి కొప్పుల లక్ష్మి శేషారెడ్డి గారి ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు 20 సీఎం రిలీఫ్ ఫండ్ చెప్పులు30 11 లక్షల 99 వేల రూపాయలు రేషన్ కార్డులు 197 పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి తాసిల్దార్ మల్లయ్య సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ రావు ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బలరాం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాలకిషన్ నరసింహారెడ్డి శ్రీనివాస్ రెడ్డి కిసాన్ సెల్ అధ్యక్షుడు బేతాయ్య సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్ ఎంపీటీసీ విట్ట ల్ రెడ్డి బీసీ సెల్ అధ్యక్షులు నరసింహులు శ్రీనివాస్ రెడ్డి సురేష్ సెట్ చెన్నప్ప శేఖర్ పటేల్ రాములు శ్రీనివాస్ గౌడ్ విట్టల్ రెడ్డి నాగరాజు సాయిలు సత్యనారాయణ సురేష్ గౌడ్ సదానందం శ్రీను శ్రీకాంత్ యాదగిరి తుకారం శ్రీశైలం అంజయ్య రవి సురేష్ బక్కయ్య పాపయ్య రంజిత్ జైపాల్ నాయక్ సాయిలు షరీఫ్ చక్రపాణి తాసిల్దార్ గారి సిబ్బంది నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు

